సంపుటి :02 సంచిక :141 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

గురువారం 24, జూలై 2025

## తెలంగాణ కులగణన ఇతర రాష్ట్రాలకూ ఆదర్శం

- 88 కోట్ల పేజీల్లో గణాంకాలు, డేటా
- ఇతర రాష్ట్రాలూ మా సర్వేను ఆదర్శంగా తీసుకోవచ్చు..
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేతలు, ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

05





## అట్టహాసంగా కేటీఆర్ జన్మదిన వేడుక

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ కార్యాకర్తలు, ముఖ్యనేతల సమక్షంలో కేటీఆర్ కేక్ కట్ చేశారు. అనంతరం కేటీఆర్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కేటీఆర్ తల్లిదండ్రుల (మాజీ సీఎం కేసీఆర్) పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు.

## భారీ వర్ష సూచన

- నేడూ రేపు వర్షాలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎల్లో అలెర్ట్
- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో తీవ్రత
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచన
- అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశం



## శుభ ముహూర్తాల శ్రావణమాసం !

### రేపటి నుంచి వరుసగా శుభ ఘడియలు

ఆగస్టులో నూ పదుల సంఖ్యలో మంచి రోజులు

- తమ పిల్లల వివాహ మహోత్సవాలకు తల్లిదండ్రుల ఏర్పాట్లు
- ఆషాఢం వ్యాపార లోటును భర్తీ చేసుకోనున్న వ్యాపారులు
- వీడియో, ఫొటోగ్రాఫర్లు, డెకరేషన్ రంగాల వారికి ఫుల్ గిరాకీ

04

శుభకార్యాలంటేనే శ్రావణ మాసం.. శ్రావణ మాసమంటేనే శుభకార్యాలు. శుక్రవారం నుంచి శుభాకార్యాల మాసం ప్రారంభం కానుండడటంతో తమ పిల్లలకు పిల్లల వివాహం చేయాలనుకుంటున్న తల్లిదండ్రులు ముహూర్తాలు పెట్టుకునేందుకు సిద్ధమవుతున్నారు. నిన్నవరకు ఆషాఢ మాసం కావడంతో నెలన్నర రోజులు గిరాకీ లేక శుభకార్యాలపై ఆధారపడి వ్యాపారాలు నిర్వహించే వారు పని లేక ఇబ్బంది పడ్డారు. ఇక ముహూర్తాలు ప్రారంభం కావడంతో ఆనందంగా ఉన్నారు. శ్రావణ మాసం నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని డెకరేషన్, ఫొటోగ్రఫీ, ఈవెంట్లు, కేటరింగ్‌తో పాటు జ్యూవెలరీ, వస్త్రి, కిరాణ వ్యాపార సముదాయాలు కిటకిటలాడనున్నాయి. కల్యాణ మండపాల వద్ద పెళ్లి బృందాల సందడి మొదలుకానుంది. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మూడుముళ్లతో అధిక సంఖ్యలో నవ జంటలు ఒక్కటి కానున్నాయి. ఇందుకు అనుగుణంగా యువతీ యువకుల తల్లిదండ్రులు ముందస్తు పెళ్లి పనుల్లో బిజీబిజీగా ఉంటున్నారు. వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, జనగామ, ములుగు, మహబూబాబాద్ తదితర పట్టణాల్లోని కల్యాణ మండపాలు ఇక వివాహ వేడుకలతో కళ కళ లాడనున్నాయి.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి



## గణపురం కేంద్రంగా నూతన పోలీస్ సర్కిల్ ఏర్పాటు

- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విస్తరిస్తున్న శాంతిభద్రతల పర్యవేక్షణ
- జిల్లాలో మూడవ సర్కిల్‌గా గణపురం ఆవిర్భావం
- చిట్యాల సర్కిల్ పరిధి తగ్గనుంది
- త్వరలో ప్రారంభానికి సన్నాహాలు

05

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణ మరింత పటిష్టం కానుంది! పరిపాలన సౌలభ్యం కోసం, ప్రభుత్వం గణపురం కేంద్రంగా సరికొత్త పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని మంజూరు చేసింది. ఈ నిర్ణయంతో జిల్లాలో పోలీసు సర్కిళ్ల సంఖ్య పెరగనుంది. ముఖ్యంగా, ప్రస్తుతం విస్తృత పరిధిలో ఉన్న చిట్యాల సర్కిల్ భారం తగ్గనుంది. గణపురం, రేగొండ, గోరికొత్తపల్లి పోలీస్ స్టేషన్లు ఈ కొత్త సర్కిల్ పరిధిలోకి రానున్నాయి. త్వరలో ప్రారంభం కానున్న ఈ నూతన కార్యాలయం జిల్లా పోలీసు వ్యవస్థలో ఎలాంటి మార్పులు తీసుకురానుంది? పోస్టింగ్‌ల కోసం ప్రయత్నిస్తున్న ఇన్స్‌పెక్టర్ల ఆశలు ఫలిస్తాయా? వంటి వివరాలపై ఈ కథనం దృష్టి సారిస్తుంది.

– అక్షరదర్బార్, భూపాలపల్లిక్రైమ్



05

## ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



శుభకార్యాలంటేనే శ్రావణ మాసం.. శ్రావణ మాసమంటేనే శుభకార్యాలు. శుక్రవారం నుంచి శుభాకార్యాల మాసం ప్రారంభం కానుండడటంతో తమ పిల్లలకు పిల్లల వివాహం చేయాలనుకుంటున్న తల్లిదండ్రులు ముహూర్తాలు పెట్టుకునేందుకు సిద్ధమవుతున్నారు. నిన్నవరకు ఆషాఢ మాసం కావడంతో నెలన్నర రోజులు గిరాకీ లేక శుభకార్యాలపై ఆధారపడి వ్యాపారాలు నిర్వహించే వారు పని లేక ఇబ్బంది పడ్డారు. ఇక ముహూర్తాలు ప్రారంభం కావడంతో ఆనందంగా ఉన్నారు. శ్రావణ మాసం నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని డెకరేషన్, ఫొటోగ్రఫీ, ఈవెంట్లు, కేటరింగ్‌తో పాటు జ్యూవెలరీ, వస్త్ర, కిరాణ వ్యాపార సముదాయాలు కిటకిటలాడనున్నాయి. కల్యాణ మండపాల వద్ద పెళ్లి బృందాల సందడి మొదలు కానుంది. జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మూడుముళ్లతో అధిక సంఖ్యలో నవ జంటలు ఒక్కటి కానున్నాయి. ఇందుకు అనుగుణంగా యువతీ యువకుల తల్లిదండ్రులు ముందస్తు పెళ్లి పనుల్లో బిజీబిజీగా ఉంటున్నారు. వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, జనగామ, ములుగు, మహబూబాబాద్ తదితర పట్టణాల్లోని కల్యాణ మండపాలు ఇక వివాహ వేడుకలతో కళకళలాడనున్నాయి.

- అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

# శుభ ముహూర్తాల శ్రావణమాసం !

## రేపటి నుంచి వరుసగా శుభ ఘడియలు


### ఆగస్టులోనూ పదుల సంఖ్యలో మంచి రోజులు

- తమ పిల్లల వివాహ మహోత్సవాలకు తల్లిదండ్రుల ఏర్పాట్లు
- ఆషాఢం వ్యాపార లోటును భర్తీ చేసుకోనున్న వ్యాపారులు
- వీడియో, ఫొటోగ్రాఫర్లు, డెకరేషన్ రంగాల వారికి ఫుల్ గిరాకీ


## ముహూర్తాలు ఇలా..

వివాహానికి యోగ్యమైన ముహూర్తాలను పురోహితులు సూచిస్తున్నారు. శ్రావణ మాసం సందర్భంగా ఈనెల 26వ తేదీ, 27, 30, 31 తేదీల్లో పలు ముహూర్తాలు ఉన్నట్లు చెప్తున్నారు. అలా ఆగస్టు నెలలో 3, 5, 7, 8, 10, 11, 14, 15, 17, 18వ తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయి. భూమిపూజలు, శంకు స్థాపన, గృహ ప్రవేశాల, కేశఖండనాలు, ప్రతిష్ఠాపనల నిర్వాహకులు పురోహితులను సంప్రదించి ముహూర్తాలను నిర్ణయించుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రత్యేక పూజలు, పండగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్నారు. నాగుల పంచమి, వరలక్ష్మి వ్రతం, రాఖీ పౌర్ణమి, కృష్ణాష్టమి, వినాయక చవితి పండగలతో ఆలయాల్లో పాటు ప్రధాన వీధులు, గృహాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనున్నాయి. ఈ ముహూర్తాలు వెళితే మళ్లీ ఆశ్వయుజ, కార్తీక మాసాలు అంటే... అక్టోబర్ 4వ తేదీ, 8, 16, 24, 31, నవంబరు 1వ తేదీ, 7, 22, 23, 25, 26, 29 తేదీల్లో శుభ కార్యాలు నిర్వహించుకోవడానికి వీలుగా ముహూర్తాలున్నాయి.










## ముందస్తు బుకింగ్ ల జోరు..

ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వందల సంఖ్యలో పెళ్లిళ్లు జరగనుండడంతో వివాహ నిర్వాహకులు ముందస్తు పనులపై దృష్టిసారించారు. మూడు నెలల ముహూర్తాల్లో సుమారు వెయ్యికిపైగా వివాహాలు జరుగుతాయని అంచనా వేస్తున్నారు. పంక్షన్ హాళ్లు, క్యాటరింగ్, పురోహితులు, భాజా భజంత్రీలు, ఆర్కెస్ట్రా, డెకరేషన్, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, ప్రీ వెడ్డింగ్ షూట్ స్టుడియోలు ఇలా పెళ్లికి అవసరమైన వాటిని ముందస్తుగా బుక్ చేసుకోవడంపై దృష్టి సారించారు. వివాహాలకు అవసరమైన పట్టు వస్త్రాలు, దుస్తులు, బంగారు ఆభరణాలు ముందస్తు కొనుగోలు చేస్తున్నారు. ప్రధాన పట్టణాల్లో సుమారు 150 వరకు ఫంక్షన్ హాళ్లు, సుమారు 300 వరకు కమ్యూనిటీ హాళ్లు, పదుల సంఖ్యల్లో దేవాలయాల్లో పెళ్లి మండపాలు ఉన్నట్లు అంచనా ఉంది. వీటిని ముందస్తుగా బుక్ చేసుకోవడంపై వివాహాల నిర్వాహకులు దృష్టి సారించారు.



## వ్యాపార సముదాయాలు కిటకిట

పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కానుండడంతో ప్రధాన పట్టణాల్లో పలు వ్యాపారాలు జోరుగా సాగనున్నాయి. షాపింగ్ మాల్స్, బట్టల దుకాణాలు, జ్యూవెల్లరీ దుకాణాలు, లేడిస్ ఎంపోరియంలు, ఫొటో స్టుడియోలు, వీడియోగ్రఫీ సెంటర్లు, ప్రీ వెడ్డింగ్ షూట్ స్టూడియోలు, పంక్షన్ హాల్స్, క్యాటరింగ్ కేంద్రాలు, ఫ్లవర్ డెకరేటర్స్, వంట మాస్టర్స్ ఇలా పలు వ్యాపారాలు పుంజుకోనున్నాయి. ఇప్పటికే ఇందుకు అవసరమైన ఏర్పాట్లను వ్యాపారాల నిర్వాహకులు చేసుకున్నారు. ప్రధానంగా మూడు సిటీలైన వరంగల్, హనుమకొండ, కాజీపేటలో వ్యాపారం జోరందుకోనున్నది. వివాహాల సీజన్‌లో ఉమ్మడి జిల్లా మొత్తంగా రోజుకు రూ.కోట్ల విలువైన వ్యాపార లావాదేవీలు జరుగుతాయని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి.



# బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..



అక్షర దర్బార్, ఖానాపురం : బీజేపీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం ఖానాపూర్ మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రాధారపు అశోక్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కమలం కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమని ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షులు ఆబోత్ రాజు, ప్రధాన కార్యదర్శులు సహదేవ్, అనుమతుల విజయ్, ఉపాధ్యక్షులు కోడింయల యాకస్వామి, సీనియర్ నాయకులు లింగాబత్తుల యాకసాయన్న, సామ మల్లారెడ్డి, కోరిటాల శ్రీనివాస్, బానోత్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జర్నలిస్టుల ఫోరం పోస్టర్ ఆవిష్కరణ

అక్షర దర్బార్, పరకాల : హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఆగస్టు 12న జరిగే తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర సమావేశ కార్యక్రమ పోస్టర్ ను పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి పెండెల సుమన్, మాదిగ జర్నలిస్టుల ఫోరం హన్మకొండ జిల్లా అధ్యక్షులు చందల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్, నడికూడా మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు చుక్క సతీష్, జిల్లా నాయకులు పెండెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- నల్లబెల్లి మండలంలో పలు పాఠశాలల తనిఖీ

అక్షర దర్బార్, నల్లబెల్లి : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకంలో మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద సూచించారు. గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాలో యూరియా పంపిణీ, మిడ్డెమిల్స్ లో పిల్లలకు మేను ప్రకారంగా పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారా లేరా అనీ నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ పీఏసీఎస్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల , రుద్రాగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోల్లోని పల్లె లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం నల్లబెల్లి మండలంలో అదనంగా పీఏసీఎస్ సెంటర్లు ప్రారంభించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుండ్ల పహాడ్ లో ప్రారంభించిన సెంటరు ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ యూరియాను ఎకరానికి ఒక బస్తా మాత్రమే వేయాలని, ఎక్కువగా యూరియా



వేసినట్లు అయితే యూరియా నత్రజని శాతం తగ్గుతుందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు మీరు పండించే పంటలలో మెలుకువలు చెప్పుటకు ప్రతి శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారని రైతులకు సూచించారు. అనంతరం నల్లబెల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,తో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించుటలో ప్రభుత్వ పాఠశాలల పని తీరు పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో గుండ్లపహాడ్ ప్రైమరీ స్కూల్ పరిశీలించి వర్షాకాలంలో శుభ్రత పరిశుభ్రత పాటించాల్సిందిగా పిల్లలకు సూచించారు. రుద్రాగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ క్లాస్ రూమ్ లను , కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించారు.



పిల్లల మేధా శక్తిని పరిశీలించుటకై హిందీ, తెలుగు, ఇంగ్లీష్ ను పిల్లలతో చదివింది వారి ప్రజ్ఞను గుర్తించి వారికి కంబాక్స్ ను గిఫ్ట్ గా అందించారు. పిల్లల చదువు లో నాణ్యతా ప్రమాణాలను పెంపొందించేలా ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ఉపయోగించి) డిజిటల్ క్లాసుల ద్వారా నాణ్యమైన విద్య బోధన అందించాలని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుకు, టీచర్లకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, నల్లబెల్లి తహసీల్దార్ కృష్ణ , మండల వ్యవసాయ అధికారి బి రజిత వ్యవసాయ విస్తరణ అధికారులు మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్, తదితరులు ఈ సందర్శనలో ఉన్నారు.

## బాధితులకు నాగుర్ల పరామర్శ



అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన ఆరె సంఘం నాయకులు పుస్కూరి రాజయ్య కుమారుడు శివాజీ, భార్య రాధాబాయి అనారోగ్యానికి గురికాగా గురువారం వారి నివాసానికి వెళ్లి పమర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, నాగుర్ల సంతోష్ రావు, సురావు కిషన్ రావు, శివారావు, బాబురావు, తాళ్లపల్లి రమేష్, పాడి చందర్ రెడ్డి, యాకబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



అక్షర దర్బార్, పరకాల : మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా పరకాల పట్టణ బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, పీఏసీఎస్ మాదారం చైర్మన్ నల్లెల లింగమూర్తి, పట్టణ ఉపాధ్యక్షుడు దుంపటి నాగరాజు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, బీఆర్ఎస్ నాయకులు నక్క చిరంజీవి, పంచగిరి శ్రీనివాస్, బొట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొగుల్లపల్లిలో ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : మండలకేంద్రంలో గురువారం కేటీఆర్ 48వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొగుళ్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు నేతృత్వంలో మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి వెంకటరావు, మాజీ సర్పంచులు నైనకంటి ప్రభాకర్ రెడ్డి, దానవేణ రాములు, మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ అధ్యక్షులు, గడ్డం రాజు గౌడ్, కత్తి రాజు గౌడ్, మల్లారెడ్డి, గుడిమల్ల రమేష్, నరెడ్ల రాజు, యూత్ అధ్యక్షులు అనుముల శ్రీధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు దేవునిరి కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నేర్పాటి శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ నెంబర్ రహీం, నాయకులు మహమ్మద్ తాజుద్దీన్, రాజేందర్, ఆకినపల్లి చిరంజీవి, శ్రీనివాస్, బండ రామస్వామి, భద్రయ్య, సాంబయ్య, కేటీఆర్ సేన, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# నీటిని తొలగించిన అధికారులు

అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వీఆర్కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని చొక్కాల గ్రామంలోని ఇండ్లు నీట మునిగాయి. దీంతో నీట మునిగిన బాధిత కుటుంబాలు రోడ్డుపైనే ఉండే పరిస్థితి నెలకొంది. కాగా విషయం తెలుసుకున్న వాడబలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ స్థానిక వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు దృష్టికి తీసుకెళ్లగా ఎస్ఐ ప్రత్యేక చొరవ తీసుకుని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ కి సమాచారం తెలియపరచడంతో సంబంధిత అధికారులు జేసీబీ తో కాలువలు తీసి వరద నీటిని తొలగించారు. సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి సమస్యను తక్షణమే పరిష్కరించినందుకు గాను గ్రామస్తులు ఎస్సై కి, ఎంపీడీవోకు సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సైలు సాయికృష్ణ, తిరుపతి రెడ్డి ఎంపీఓ సురేష్, మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రవీణ్, వీఆర్కే పురం పంచాయతీ సెక్రెటరీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

అక్షరదర్బార్, చెన్నారావుపేట : మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను టీఆర్ఎస్ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రముఖ ఐటీ కంపెనీలు రాష్ట్రం వైపు చూస్తున్నాయంటే అది కేటీఆర్ చొరవేనని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో కేటీఆర్ సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ మార్గదర్శకంలో బీఆర్ఎస్ పార్టీ రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, సొసైటీ చైర్మన్, మండల ఉపాధ్యక్షులు, మండల అధికార ప్రతినిధి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు, మండల ప్రధాన కార్యదర్శిలు, మండల యూత్ ప్రెసిడెంట్, మండల యూత్ నాయకులు, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ కమిటీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




## సొంతింటి కల ప్రజాపాలనలో సాకారం

- జిల్లా కాంగ్రెస్ నాయకులు తక్కలపల్లి రాజు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : మొగుళ్ళపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడత బిల్లులు వారి ఖాతాల్లో జమ కావటం శుభ పరిణామం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కల్లపల్లి రాజు తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా నిరీక్షిస్తున్న పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతో నేడు నెరవేరిందని ఇల్లు లేని ప్రతి నిరుపేద కు దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి భూపాలపల్లి నియోజకవర్గంలో గుడిసెలు లేని గృహాలను నిర్మించడమే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లక్ష్యమని తెలిపారు. గ్రామాలలో మంజూరైన ఇందిరమ్మ గృహాలకు నేడు మొదటి విడతగా జమ కావడం, సంతోషంగా ఉందని అన్నారు.



## వరినాటు వేస్తున్న మహిళలకు చేయూత



అక్షర దర్బార్, కొత్తగూడ : కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు బానోత్ దేవేందర్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం ముష్మి, బొత్తావనిగూడెం, ముష్మి తండా గ్రామాలలో వరి నాటు వేస్తున్న మహిళా రైతులకు ఆయన పాలిథిన్ కవర్లను పంపిణీ చేశారు. వర్షాకాలంలో వ్యవసాయ పనులకు వెళ్లే మహిళలకు ఈ కవర్లు ఎంతో ఉపయోగపడతాయని దేవేందర్ ఈ సందర్భంగా తెలిపారు. ఆకస్మిక వర్షాల నుండి రక్షణ కల్పించడంలో ఈ కవర్లు తోడ్పడతాయని, తద్వారా వారు ఇబ్బందులు పడకుండా పనులు కొనసాగించుకోవచ్చని ఆయన అన్నారు. దేవేందర్ చేసిన ఈ సహాయాన్ని మహిళా రైతులు ప్రశంసించారు. ఒక యువ నాయకుడిగా రైతుల పట్ల దేవేందర్ చూపిన శ్రద్ధకు సర్వత్రా అభినందనలు వ్యక్తమవుతున్నాయి.

## నిఘా నేత్రాలతో నేరాల అదుపు : ఎమ్మెల్యే జీఎస్ఆర్



అక్షర దర్బార్, రేగొండ : నిఘా నేత్రాల ఏర్పాటుకు తొట్ల తిరుపతి యాదవ్ సహకారం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే కొత్తపల్లి గోరి మండలంలోని బాలయ్య పల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రారంభించి మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు తోడ్పాటు చేస్తాయని ఎమ్మెల్యే అన్నారు. పోలీస్ శాఖ సహకారంతో రాష్ట్ర కాంగ్రెస్ యూత్ నాయకులు తిరుపతి యాదవ్ రూ.1.20 లక్షలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం సంతోషకరమని యువత రాజకీయాల్లోకి రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, రేగొండ రెండవ ఎస్సై షాఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఎంపీడీవో రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సరిత, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య, నాయకులు పున్నం రవి, పట్టెమ్ శంకర్, బైకాని కుమార్, పొన్నగంటి వీరబ్రహ్మం, మేకల బిక్షపతి, వావిలాల రమేష్, బోయిని వినోద్, పత్తి ప్రభాకర్, తోకల సురేందర్ రెడ్డి, పంగ ఐలయ్య, గట్టు ప్రదీప్, సురం వీరేందర్, మధసు చిరంజీవి, తోట్ల పెద్ద తిరుపతి, తొట్లా శివకుమార్, వంగ కొమురయ్య, వంగ సాంబయ్య, శ్రీపతి సాంబయ్య, శ్రీపతి కుమార్, తోట్లా కుమారస్వామి తది తరులు పాల్గొన్నారు.



## వెంకటాపురంలో ఘనంగా తీజ్ వేడుకలు



అక్షర దర్బార్, దుగ్గొండి : మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలో గల మంగళి తండాలో తండావాసులు గురువారం తీజ్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తండాలోని యువతులు వరి మొలకలు తీసుకొని ముత్యాలు డప్పు చప్పులతో చెరువుగట్టుకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటా

- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణాప్రతాప్ రెడ్డి




అక్షర దర్బార్, చెన్నారావుపేట : మండలంనీ కోనాపురం, కాల్ నాయక్ తండా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈదుల శ్రీకాంత్,లావుడ్యా సుమన్,లావుడ్య వెంకటేష్,గుగులోత్ వీరన్న,బానోత్ రమేష్,బానోత్ నవీన్ లు బిజెపి జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ అధ్యక్ష తన బీజేపీలో చేరారు. వీరికి బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బీజేపీ కండవాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది ప్రజలంతా బీజేపీ మాత్రమే ప్రత్యామని గ్రహించి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబెర్ దుంకదువ్వ రంజిత్,మండల ప్రధానకార్యదర్శులు మురహరి విజయ్,కిసారి సాంబరాజు, గుగులోత్,వీరు,బానోత్ రాజు,దరం స్మోత్ మహేందర్,కృష్ణ, బాస రోహిత్,తదితరులు పాల్గొన్నారు.

## వరద ఉధృతితో రోడ్డుకు గండి..!

అక్షర దర్బార్, మల్హర్ : మండలంలో గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వరద ఉధృతికి ఓసిపి అధికారులు అటవీ ప్రాంతంలో వేసిన మట్టిరోడ్డు తెగిపోయింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురివుతున్నట్లుగా వాపోయారు. మండల కేంద్రమైన తాడిచర్లలోని కాపురం ఓసీపీ నుంచి భూపాలపల్లిలోని చెల్పూర్ కాకతీయ పవర్ ప్లాంట్ కు వేసిన బెల్టు పై బొగ్గు తరలించడానికి కాపురం నుంచి అటవీప్రాంతం మీదుగా చెల్పూర్ కు మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే ఇటీవల గత రెండుమూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మట్టి రోడ్డు తెగిపోయి గండి పండింది. ఈ రోడ్డుపై నుంచి నిత్యం వందలాది ప్రయాణికులు ప్రయాణిస్తూ ఉంటారు. రోడ్డు తెగిపోవడంతో ప్రయాణికులు ఆందోళనకు గురివుతున్నారు. వెంటనే గండిని పూడ్చాలని కోరుతున్నారు.



# ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో గురువారం కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ లు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను చిట్యాల చౌరస్తాలో ఘనంగా ప్రారంభించారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి స్థానిక సివిల్ ఆసుపత్రిలో రోగులకు పళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కల్వకుంట్ల తారక రామారావు పార్టీ పటిష్టత కోసం కోసం కార్యకర్తల సంక్షేమం కోసం కోసం అహర్నిశలు కృషి చేస్తూ అనేక సమస్యలు పరిష్కరించడంతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పార్టీని ప్రజలకు మరింత దగ్గరగా తీసుకుపోయే చర్యలు చేపట్టి పార్టీ నాయకులకు కార్యకర్తలకు మార్గ నిర్దేశం చేస్తున్నారని తెలిపారు. కేటీఆర్ మరిన్ని ఉన్నతమైన స్థానాలు అందుకుని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మండల పార్టీ తరఫున వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## దుగ్గొండిలో ఘనంగా వేడుకలు

అక్షరదర్బార్, దుగ్గొండి : మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుకినే రాజేశ్వరరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేటీఆర్ పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్. బీఆర్ఎస్ యూత్ నర్సంపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి రాజ్ కుమార్ శానబోయిన పెండ్యాల రాజు ఓరేటి మహిపాల్ రెడ్డి శంకేష్ కమలాకర్ ఉండకర్ రంగారావు కామిశెట్టి ప్రశాంత్, మాజీ ఎంపీపీ,సొసైటీ చైర్మన్, మండల ఉపాధ్యక్షులు, మండల అధికార ప్రతినిధి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు, మండల ప్రధాన కార్యదర్శిలు, మండల యూత్ ప్రెసిడెంట్, మండల యూత్ నాయకులు,మండల మాజీ ప్రజా ప్రతినిధులు,సొసైటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ కమిటీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## వెంకటాపురంలో ఘనంగా..

అక్షరదర్బార్, వెంకటాపురం(నూగూరు) : భారాస పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో బారాస మండల అధ్యక్షులు గంప రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రముఖ ఐటీ కంపెనీలు రాష్ట్రం వైపు చూస్తున్నాయంటే అది కేటీఆర్ చొరవేనని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి డర్ర దామోదర్, సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి, ఉపాధ్యక్షులు శివాజీ యాదవ్, గడ్డ వివేక్, ఉదయ్ కిరణ్, కొండపర్తి శివకృష్ణ, సాయిరాం, మల్లికార్జున్, పగిడిద్దిరాజు పాల్గొన్నారు.

# హైటెక్ కాలనీ నూతనకమిటీని సన్మానించిన ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్, భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 9వ వార్డు లో గల హైటెక్ కాలనీ (వెంగళరావు వెంచర్) లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న కమిటీ యొక్క అధ్యక్ష, కార్యదర్శి క్యాతం సతీష్ కుమార్, బొమ్మకంటి పవన్ కుమార్ తో పాటు గౌరవ అధ్యక్షులు సామల లక్ష్మారెడ్డి, సాదు సదానందం లను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సన్మానించారు. హైటెక్ కాలనీ అభివృద్ధి కోసం కోత్తగా ఎర్పాటు చేసుకున్న కమిటీ నిరంతరం కృషి చేసి హైటెక్ కాలనీని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. మీ కాలనీలో అభివృద్ధి పనులు చేయడం కోసం నా వంతు కృషి చేస్తానని తెలుపుతూ,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాలనీని విజిట్ చేసి, పెండింగ్ పనులను కంప్లీట్ చేస్తానని చెప్పడం చాలా సంతోషంగా ఉందని కాలని అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తాడూరి రమణారెడ్డి, పసునూటి సుమన్, సల్ల సంపత్, చల్లా రవీందర్ రెడ్డి, గోపతి రాజు, రత్నం రోషి రెడ్డి, పోతునూరి శశికాంత్, నిమ్మతి జితేందర్, కట్కూరి శ్రీనివాస్, నేరెళ్ల సతీష్, రాగుల కనకయ్య, ఉమ్మనబోయిన రవీందర్, తిరుపతిరెడ్డి, పైతారి మహేష్, అలుగూరి సదయ్య, మాదారపు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



## మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కరించుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రమేష్ బాబు,

సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజు

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : కోర్టుల్లో పెండింగులో ఉన్న కేసులను మధ్యవర్తిత్వం ద్వారా త్వరితగతిన పరిష్కారం చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సీ.హెచ్.రమేష్ బాబు, సీనియర్ సివిల్ జడ్జి , న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు తెలిపారు. ఇందుకోసం తొంబై రోజుల పాటు మీడియేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. వాహన ప్రమాద కేసులు, వైవాహిక సంబంధ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, రాజీపడదగిన క్రిమినల్, సివిల్ కేసులను పరిష్కారం చేసుకోవచ్చని న్యాయమూర్తులు తెలిపారు. పెద్దమొత్తంలో కేసులను పరిష్కారం చేయడమే లక్ష్యంగా న్యాయవాదులకు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. న్యాయవాదులు, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడిగేదె మృతి

అక్షర దర్బార్, రేగొండ : విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన ఘటన మండలంలోని దుంపిల్ల పల్లి గ్రామంలో జరిగింది. గ్రామస్తుల వివరాల ప్రకారం గురువారం బోయిని రవీందర్ కు చెందిన పాడి గేదె రోజు వారి మేత లో భాగంగా పశువుల కాపరి మేతకు తోలుకెళ్లాడు. దీంతో బాగిర్తిపేట గ్రామ శివారులో ఓ రైతు బావి మోటారుకు ఉన్న సర్వీస్ వైరు ప్రమాదవశాత్తు గేదెకు చుట్టుకొని అక్కడికక్కడే మృతి చెందింది. గమనించిన పశువుల కాపరి కాపాడే ప్రయత్నంచేయగా అతనికి కూడా షాక్ తగిలి అదృష్టవశాత్తు అతను ప్రాణాలతో బయటపడ్డాడు. ఘటనకు నిర్లక్ష్య పూరితంగా సర్వీస్ వైరు నేలపై ఉంచిన రైతు, విద్యుత్ శాఖ అధికారులే కారణమని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన గేదె సుమారు రూ.70 వేలు ఉంటుందని,అధికారులు స్పందించి ప్రభుత్వ పరంగా తమను ఆదుకోవాలని రైతు రవీందర్ కోరారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, నెక్కొండ : ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ నెక్కొండ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం ఆయన నెక్కొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు



పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డీసీలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన సీపీ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొం



దించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్ పాల్గొన్నారు.



# తెలంగాణ కులగణన ఇతర రాష్ట్రాలకూ ఆదర్శం..

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేతలు, ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

అక్షరదర్బార్, ఢిల్లీ : తెలంగాణలో చేపట్టిన కులగణన యావత్ దేశానికి ఆదర్శమని, ఇతర రాష్ట్రాలూ ఆదర్శంగా తీసుకుని తమ వద్ద కులగణన చేపట్టవచ్చని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సర్వే మొత్తం 88 కోట్ల పేజీల డేటా అని పేర్కొన్నారు. సర్వే దేశానికి మార్గనిర్దేశకంగా నిలుస్తుందని అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకే కులగణన నిర్వహించామన్నారు. ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతల సమక్షంలో సీఎం రేవంత్‌రెడ్డి కులగణన సర్వేపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...''2024లో తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభించాం. ఇది సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలను ఆవరణలోకి తెచ్చే సమగ్ర సర్వే. మొత్తం 88 కోట్ల పేజీల్లో ఈ డేటా నిక్షిప్తమైంది. బీసీలపై ప్రధాని మోదీకి నిష్కపట ప్రేమ లేదని స్పష్టమవుతోంది. కేంద్రం తీసుకొచ్చిన మూడు రైతు చట్టాలు రద్దు కావడంలో రాహుల్‌గాంధీ పోరాటం కీలకమైనదే. ఇప్పుడు కులగణన విషయంలోనూ కేంద్రం వెనక్కి తగ్గేలా చేస్తున్నాం'' అని వ్యాఖ్యానించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ''రాహుల్‌గాంధీ హామీ మేరకే తెలంగాణలో అధికారంలోకి రాగానే కులగణన చేపట్టాం. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా గుర్తించి వివరాలు సేకరించాం. ఇది దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుంది'' అని తెలిపారు.

### రాహుల్ గాంధీ ప్రశంసల వర్షం

తెలంగాణలో కులగణన సర్వేను విజయవంతంగా నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశంసల వర్షం కురిపించారు. ఆ కులగణన దేశంలో సామాజిక న్యాయానికి మైలురాయిగా నిలుస్తుందని కితాబునిచ్చారు. ''తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టాలని మేము ఒత్తిడి తెచ్చాం. 55



ప్రశ్నలతో ఇంటింటికీ వెళ్లి క్షేత్రస్థాయిలో సమగ్రంగా సర్వే నిర్వహించడం అంత ఈజీ కాదు. అయినా రేవంత్ నేతృత్వంలో అది విజయవంతమైంది. ఇది దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. దేశవ్యాప్తంగా కులగణన అవసరం మరింత తర్వలో స్పష్టమవుతుంది'' అని పేర్కొన్నారు. సామాజిక న్యాయానికి కులగణన కీలక ముందడుగు అని అభివర్ణించారు. ''కాంగ్రెస్ నేతలు అంచనాలను మించి రాణించారు. ఇది బహుళంగా అధ్యయనానికి దోహదపడే ఆధారం'' అని అన్నారు.

## వేడుకలా కేటీఆర్ జన్మదిన వేడుక

అక్షరదర్బార్, హైదరాబాద్ : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మద ిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ కార్యాకర్తలు, ముఖ్యనేతల సమక్షంలో కేటీఆర్ కేక్ కట్ చేశారు. అనంతరం కేటీఆర్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.







## క్వాలిటీ ఫుడ్ అందించాలి..!

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
-కాటారం లో ఆకస్మిక పర్యటన
- సంక్షేమ హాస్టల్ తనిఖీ



అక్షర దర్బార్, కాటారం : సంక్షేమ హాస్టళ్ళల్లో చదివే విద్యార్థులకు క్వాలిటీ ఫుడ్ ని అందించేలా సంబంధిత హాస్టల్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. గురువారం కాటారం మండలకేంద్రంలోని గురుకుల పాఠశాలలో 9వ తరగతి గది, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూము, కూరగాయలు నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు వ్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని స్పష్టం చేశారు. తరగతి గదిలో విద్యార్థులను ఏ సబ్జెక్టు చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. లెక్కలు పీరియడ్ జరుగుతుందని విద్యార్థులు తెలుపగా లెక్కలతో పాటు అన్ని సబ్జెక్ట్ లలో ముందంజలో ఉండాలని సూచించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ముందంజలో ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు. నాణ్యత పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని సూచించారు. అనంతరం గారేపల్లిలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణం, లక్ష్మి గణపతి, శ్రీ రాజ రాజేశ్వరి ఎరువుల, విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యక్రమాలలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, వ్యవసాయ అధికారి బాబు, డీఈఓ రాజేందర్, తహసీల్దార్ నాగరాజు ఎంపిడిఓ బాబు, వ్యవసాయ శాఖ ఈడీఏ శ్రీపాల్, ఎంపీవో వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గణపురం కేంద్రంగా కొత్త పోలీస్ సర్కిల్ ఏర్పాటు

- తాజాగా మంజూరు చేసిన ప్రభుత్వం
- త్వరలో ప్రారంభించేందుకు కసరత్తు
- పోస్టింగ్ కోసం కొందరు ఇన్ స్పెక్టర్ల ప్రయత్నం
- మూడు పోలీస్ స్టేషన్లతో పని చేయనున్న నూతన సర్కిల్
- చిట్యాల సర్కిల్ పరిధిలో తగ్గనున్న ఠాణాల సంఖ్య

అక్షరదర్బార్, భూపాలపల్లిక్రైమ్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మరో పోలీసు సర్కిల్ కార్యాలయం ఏర్పాటు కాబోతుంది. గణపురం మండల కేంద్రంలో కొత్త పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. సాధ్యమైనంత త్వరలో దీన్ని ప్రారంభించేందుకు కసరత్తు జరుగుతుంది. జిల్లాలో ప్రస్తుతం మూడు పోలీసు సర్కిల్ కార్యాలయాలు పనిచేస్తున్నాయి. వీటిలో మహాదేవపూర్, కాటారం, చిట్యాల ఉన్నాయి. ఈ మూడింటిలో ఎక్కువ పోలీసు స్టేషన్లు కలిగి ఉన్నదిగా ఇన్నాళ్లు చిట్యాల సర్కిల్ కార్యాలయం కొనసాగుతున్నది. చిట్యాల పోలీసు




సర్కిల్ పరిధిలో చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, రేగొండ, గణపురం, గోరికొత్తపల్లి పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ఈ ఆరింటిలో గోరికొత్తపల్లి పోలీస్ స్టేషన్ కొద్ది రోజుల క్రితం ప్రారంభమైన విషయం తెలిసిందే. గతంలో ఐదు పోలీసు స్టేషన్లతో పనిచేసిన చిట్యాల సర్కిల్ లో తాజాగా ఏర్పడిన గోరి కొత్తపల్లి పోలీస్ స్టేషన్ తో పోలీసు స్టేషన్ల సంఖ్య ఆరుకు చేరింది. దీంతో ఈ సర్కిల్ పరిధిలో కొత్తగా మరో పోలీసు సర్కిల్ కార్యాలయం ఏర్పాటు ప్రతిపాదన తెరపైకి వచ్చింది. గణపురం, రేగొండ, గోరికొత్తపల్లి పోలీసు స్టేషన్లకు గాను కొత్తగా గణపురం కేంద్రంగా పోలీసు సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఇటీవల ప్రతిపాదన ప్రభుత్వానికి చేరింది. దీనికి ప్రభుత్వం కొద్దిరోజుల క్రితం ఆమోదముద్ర వేసింది. - గణపురంలో ఏర్పాటు గోరికొత్తపల్లి మండల కేంద్రంలో కొద్ది రోజుల క్రితం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి కొత్త పోలీసు స్టేషన్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. దీంతో కొత్త పోలీసు సర్కిల్ ఏర్పాటుపై చర్చ తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని గణపురంలోని పోలీసు స్టేషన్ ఆవరణలోనే ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను పోలీసు శాఖ ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఈ నూతన పోలీసు సర్కిల్ కార్యాలయానికి ఒక సర్కిల్ ఇన్ స్పెక్టర్ తో పాటు సిబ్బందిని కూడా నియమించేందుకు కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. ఇక్కడ తొలి సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా నియామకానికి కొందరు ఇన్ స్పెక్టర్లు ప్రయత్నిస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతుంది. నియామక ప్రక్రియ పూర్తి కాగానే త్వరలోనే గణపురంలోని పోలీస్ స్టేషన్ భవనంపై అంతస్తులో కొత్త పోలీసు సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిసింది. గణపురంలో సర్కిల్ కార్యాలయం ప్రారంభమైతే జిల్లాలో ఇది నాలుగో పోలీస్ సర్కిల్ కానుంది. గణపురం, రేగొండ, గోరికొత్తపల్లి పోలీస్ స్టేషన్లు కొత్తగా ఏర్పడే గణపురం సర్కిల్ పరిధిలో పనిచేయనున్నాయి. ఇక చిట్యాల పోలీస్ సర్కిల్ కార్యాలయం చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్లతో పని చేయనుంది.

## నలుగురు ఇన్ స్పెక్టర్ల బదిలీ

- మట్టేవాడ ఇన్ స్పెక్టర్ గా కరుణాకర్



అక్షరదర్బార్, వరంగల్: పోలీస్ కమిషనరేట్ పరిధిలో నలుగురు ఇన్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సీసీఆర్బీ నుంచి ఎన్ కరుణాకర్ మట్టేవాడ పోలీస్ స్టేషన్, మట్టేవాడ పోలీస్ స్టేషన్ నుంచి టి గోపి వీఆర్ కు, షీ టీం నుంచి కే సుజాత వరంగల్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్, వరంగల్ ట్రాఫిక్ నుంచి ఇన్ స్పెక్టర్ కే రామకృష్ణ వీఆర్ కు బదిలీ అయ్యారు. బదిలీ ఉత్తర్వులు అందుకున్న ఇన్ స్పెక్టర్ మట్టేవాడ పోలీసు స్టేషన్ ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. మట్టేవాడ పోలీసు స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ఇన్ స్పెక్టర్ కరుణాకర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. 2007 సంవత్సరం ఎస్ఐ బ్యాచ్ కు చెందిన కరుణాకర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎస్సైగా పనిచేశారు. ఇన్ స్పెక్టర్ గా ఇంటలిజెన్స్, సైబర్ క్రైమ్ విభాగాల్లో పనిచేయడంతో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హనుమకొండ, మహిళా పోలీస్ స్టేషన్లలో ఇన్ స్పెక్టర్ విధులు నిర్వహించారు.